# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 11-05-2025** **సమయం : 6.45 గంటలు**

# ముఖ్యాంశాలు

1. **సరిహద్దుల్లో పాకిస్థాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిందని భారత విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు.**
2. **భారత్ – పాక్ మధ్య కాల్పుల విరమణ ప్రకటన శుభపరిణామమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కె పవన్ కల్యాణ్ అన్నారు.**
3. **తెలంగాణలో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఎప్‌సెట్-2025 ఫలితాలు ఈరోజు విడుదల కానున్నాయి.**
4. **సీతారామ ఎత్తిపోతల పథకంతో పాటు.. సీతమ్మ సాగర్ ఆనకట్టను.. త్వరగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలంగాణా నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.**
5. **నైరుతి రుతుపవనాలు అంచనాల కంటే ముందే దేశంలోకి ప్రవేశించనున్నట్లు భారత వాతావరణ శాఖ ప్రకటించింది.**

==========================

దేశ సరిహద్దుల్లో పాకిస్థాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిందని భారత విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు. నిన్న రాత్రి ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాల్పుల విరమణ అవగాహనను పాక్ ఉల్లంఘించడం సరికాదన్నారు. డీజీఎంవో మధ్య జరిగిన అవగాహనను ఉల్లంఘించడాన్ని ఖండిస్తున్నట్టు చెప్పారు. కొన్ని గంటలుగా పాక్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తోందని, ఇది అత్యంత దుర్మార్గమని తెలిపారు. కాల్పుల ఉల్లంఘనకు సంపూర్ణ బాధ్యత పాక్‌దేనని స్పష్టం చేశారు. సరిహద్దుల్లో పాక్ ఉల్లంఘనలకు సైన్యం తగిన విధంగా జవాబిస్తుందన్నారు. పాక్ అతిక్రమణను నిలువరించేందుకు సైన్యానికి సంపూర్ణ అధికారాలు ఇచ్చామని తెలిపారు. ఇప్పటికైనా ఈ ఉల్లంఘనలను పాకిస్థాన్ నిలువరిస్తుందని ఆశిస్తున్నట్టు విక్రమ్ మిస్రీ వెల్లడిస్తూ....

..వాయిస్: 34 సెకన్లు

---------------------------

మూడోరోజు పాకిస్థాన్ చేసిన దాడులను సమర్థంగా తిప్పికొట్టినట్టు రక్షణశాఖ తెలిపింది. శ్రీనగర్, ఉధంపూర్, భటిండా, భుజ్ సహా.. 26 ప్రాంతాల్లో డ్రోన్లతో పాక్ దాడులు చేసినట్టు... రక్షణశాఖ అధికారులు

తెలిపారు. పాకిస్థాన్ దాడులకు ప్రతిస్పందనగా....... ఆ దేశంలోని పలు సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేసినట్టు కాల్పుల విరమణ అంగీకారం కుదిరిన తర్వాత తెలిపారు. ఈ దాడుల్లో పాక్‌లోని మౌలిక సదుపాయాలు, కమాండ్ కంట్రోల్ సెంటర్లు, రాడార్ సైట్లను.... ధ్వంసం చేసినట్లు వివరించారు. ఇదే సమయంలో భారత్ లోని కీలక స్థావరాలను ధ్వంసం చేసినట్టు పాకిస్తాన్ చేసిన వాదనలో నిజంలేదని కల్నల్ సోఫియా ఖురేషీ వివరిస్తూ...

..వాయిస్:32 సెకన్లు

---------------------------

భారత్ – పాక్ మధ్య కాల్పుల విరమణ ప్రకటన శుభపరిణామమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కె పవన్ కల్యాణ్ అన్నారు. రాజ్ భవన్‌లో గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆధ్వర్యంలో నిన్న సర్వమత సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్, ఉన్నతాధికారులు, అన్య మతాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... కాల్పుల విరమణ కోసం పాకిస్తాన్ నుంచే ప్రతిపాదన వచ్చిందని...ఇరు దేశాల పౌరుల భద్రత దృష్ట్యా భారత్ అంగీకరించిందని ముఖ్యమంత్రి తెలిపారు. దేశ భద్రత కోసం కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా...,సంపూర్ణ మద్దతిస్తామని చంద్రబాబు నాయుడు తెలియజేస్తూ....

..వాయిస్: 32 సెకన్లు

ప్రజాస్వామ్యంలో అభిప్రాయ భేదాలు ఉన్నా.... దేశ సమగ్రత విషయంలో అందరం ఏకతాటి పైకి రావటం గొప్ప విశేషమని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు. కష్ట సమయంలో భారతీయులమంతా ఒక్కటే అని చాటి చెప్పిన అందరికీ ధన్యవాదాలని పవన్ కళ్యాణ్ అన్నారు.

---------------------------

ఆంధ్రప్రదేశ్ లోని నగరపాలక సంస్థలు.. మున్సిపాలిటీలు..నగర పంచాయతీలలోని పార్కులను పూర్తిస్థాయి వసతులతో ఆధునీకరించి ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. నెల్లూరు నగరం సింహపురి కాలనీలో ఆధునికీకరించిన ఎన్టీఆర్ పార్కుతో పాటూ ఎస్.పి బాలసుబ్రమణ్యం పార్కును మంత్రి నిన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ... మరో పది రోజుల్లో మిగిలిన పార్కులను కూడా ప్రారంభిస్తామని చెప్పారు. గ్రీన్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పార్కుల అభివృద్ధి పనులు మొదలుపెట్టినట్లు చెప్పారు. ప్రజారోగ్య పరిరక్షణతో పాటు పిల్లలకి ఆహ్లాదం కోసం పార్కులను ఆధునీకరిస్తున్నామన్నారు.

---------------------------

తెలంగాణలో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఈఏపీ సెట్–2025 ఫలితాలు ఈరోజు విడుదల కానున్నాయి. ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లోని తన నివాసంలో ఫలితాలను విడుదల చేయనున్నారు. ఏప్రిల్ 29, 30 తేదీల్లో జరిగిన ఈఏపీ సెట అగ్రికల్చర్ విభాగంలో 81 వేల 198 మంది, మే 2, 3, 4 తేదీల్లో నిర్వహించిన ఇంజినీరింగ్ విభాగానికి 2 లక్షల 7వేల 190 మంది హాజరయ్యారు.

---------------------------

సీతారామ ఎత్తిపోతల పథకంతో పాటు.. సీతమ్మ సాగర్ ఆనకట్టను.. త్వరగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలంగాణా నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సీతారామ ఎత్తిపోతల పథకం పనుల పురోగతిపై హైదరాబాద్ జలసౌధలో.. ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల, పొంగులేటితో కలిసి.... ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. అనుమతులు, పనుల పురోగతి, భూసేకరణ సంబంధిత అంశాలపై ఇంజినీర్ల సమావేశంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. సమస్యలు పరిష్కరించి... పనులు వేగవంతం చేయాలని ఇంజినీర్లను మంత్రులు ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..

..వాయిస్: 30 సెకన్లు

---------------------------

పాక్ ఉగ్రమూకలపై 'ఆపరేషన్ సిందూర్' నిర్వహించిన తర్వాత భారత ఆర్మీ కల్నల్ సోఫియా ఖురేషీ, నేవీ వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్.. పాక్ ఉగ్రస్థావరాల మీద దాడి ఘటన గురించి మీడియాకు ఎప్పటికప్పుటి ప్రెస్‌మీట్లు పెట్టి సమాచారం ఇస్తున్నారు. ఈ క్రమంలో వారి పేరు మీద పలు సామాజిక మాధ్యమం 'ఎక్స్' ఖాతాలు వెలిశాయి. ఈ నేపథ్యంలో పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ స్పందించింది. అవి ఫేక్ అకౌంట్లుగా గుర్తించింది. ఇలాంటి నకిలీ ఖాతాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పౌరులకు సూచిస్తూ ఎక్స్‌లో పోస్ట్ చేసింది.

---------------------------

నైరుతి రుతుపవనాలు అంచనాల కంటే ముందే దేశంలోకి ప్రవేశించనున్నట్లు భారత వాతావరణ శాఖ ప్రకటించింది. సాధారణంగా జూన్ ఒకటో తేదీకి వచ్చే రుతుపవనాలు ఈసారి అంతకంటే ముందుగానే మే 27న కేరళను తాకే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. ఈ సీజన్‌లో సాధారణంకంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వెల్లడించింది. భారత ఉపఖండంలో ఎల్ నినో పరిస్థితుల ప్రభావం లేదని తెలిపింది. ముందుగా కేరళలోకి ప్రవేశించే రుతుపవనాలు... జులై 8 నాటికి దేశమంతా విస్తరిస్తాయని ఐఎండి తెలిపింది. వాయువ్య భారతం నుంచి....... సెప్టెంబరు 17తో రుతుపవనాల ఉపసంహరణ మొదలై..అక్టోబరు 15 నాటికి ముగుస్తాయని పేర్కొంది.

=====================